manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 216 | ఆదివారం | 02.02.2025



## ఎస్సీ వర్గీకరణ కోసం

# అవిశ్రాంత పోరాటం

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ
- జనగామలో 'వేల గొంతులు.. లక్ష డప్పులు' సన్నాహక సభ
- మద్దతు తెలిపిన స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** ఎస్సీ వర్గీకరణ కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్నానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మంద కృష్ణ మాదిగ హైదరాబాద్ లో ఈ నెల 7న తలపెట్టిన 'వేల గొంతులు.. లక్ష డప్పుల దండోరా..' సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమం దిగ్విజయం చేయాలి అని కోరుతూ శనివారం జనగామలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పట్టణంలోని నెహ్రూపార్కు నుంచి ఎమ్మార్పీఎస్ జెండాలు, బ్యానర్ పట్టుకొని ర్యాలీగా చౌరస్తాకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ మాదిగ అధ్యక్షత వహించగా



మంద కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 7న మాదిగలు డప్పు వేసుకుని, మాదిగ ఉప కులాల వారు వారి సంప్రదాయ వస్తువులు పట్టుకుని హైదరాబాద్ రావాలని పిలుపునిచ్చారు. మాదిగలకు చెప్పులు కుట్టే కుల వృత్తి ఉన్నది దాని గురించి సిగ్గు పడకుండా ఉండాలన్నారు. అబ్రహం లింకన్ అమెరికా అధ్యక్షుడు అయిన తన ములన్ని మర్చిపోలేదన్నారు. రాముడు కాలంలో కుర్చీ మీద చెప్పులు కూర్చున్నాయి మర్చి పోవద్దని గుర్తుచేశారు. మా డప్పు ప్రతి గ్రామంలో మొదటి విలేకరి అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధిస్తే రాబోవు తరాలకు భవిష్యత్తు బాగుంటున్నారు. 'నాకు మద్దతు ఇస్తాం అంటే అన్ని పార్టీలకు మద్దతు ఇచ్చానని, అదే మాట తప్పితే వారిపై యుద్ధం చేశా..' అని గుర్తుచేశారు. 'నా లక్ష్యం గొప్పది అని నేను నా కండువా మారలేదు.. మార్చితే నేను అనేక పదవులు అనుభవించే వాడిని.. ఆర్.కిష్టయ్య బీసీ ఉద్యమాన్ని పక్కకు జరిగి 4 పార్టీలు మారాడని..' అన్నారు. వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం ఆగదని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగ జాతికి సూర్యుడు మన కృష్ణాన్న అని కొనియాడారు. దేశంలో అతి పేద వారు మాదిగ కులస్తులని, ఏ మతం, కులంలో పుట్టిన ఏ ప్రజల కోసం పనిచేస్తున్నామో ముఖ్యం అన్నారు. ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ మద్దతు ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, డాక్టర్ సుగుణకర్, డాక్టర్‌రాజమౌళి, డాక్టర్ కృష్ణ, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా సమావేశంలో ధర్మకంచకు చెందిన ఉద్యమకారుడు, రచయిత మెంట నర్సింగరావును మంద కృష్ణ సన్మానించారు.



### జర్నలిస్ట్ ఉపేందర్‌కు పరామర్శ

ఈ నెల 26న జనగామ జిల్లా ఎర్రకుంట తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన కవరేజీకి వెళ్లి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఘర్షణలో గాయపడిన టీవీ9 జర్నలిస్ట్ కాసాని ఉపేందర్‌ను మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. దీనికి బాధ్యులైన వారిపై పోలీసులు శాఖ కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



## కుళ్లిన చికెన్ 3

## అపరిశుభ్ర పాలు

- జనగామలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల తనిఖీ



## ఎన్నికల నియమావళి 2

## పక్కాగా అమలు

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాషా





## పల్లాను అవమానించిన వారిపై 2

## చర్యలు తీసుకోవాలి

- సిద్దిపేట సీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

General News

## ఎన్నికల నియమావళి

# పక్కాగా అమలు చేయాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు
- 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**జనగామ, మన చౌరాస్తా :** ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి ఆయన టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అలాగే జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఏఎస్పీ పండారి చేతన్ నితిన్, జెడ్పీ సీఈఓ మాధురీ షా, ఇతర సంబంధిత నోడల్ అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఈ క్రమంలో అన్ని జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై నివేదికను అందించాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్ లు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలను తొలగించాలన్నారు. ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఈ మేరకు ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, 11న పరిశీలన, 13లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను రూపొందించాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ ఓటరు దరఖాస్తులను పరిశీలించి, ఫిబ్రవరి 7లోపు పరిష్కరించాలని సీఈఓ సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసీఎంసీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రసారాలను పర్యవేక్షించాలన్నారు. ఎక్కడా కూడా ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడ అవసరమైన వసతులను కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా తగు జాగ్రత్త చర్యలతో సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 12 మండలాల పరిధిలో 921 మంది ఓటర్లు ఉన్నారని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ సంబంధించిన నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని సీఈఓ కు వివరించారు. వీడియో సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవో గోపీరాం, డీఏఓ రామారావు నాయక్, సంబంధిత నోడల్ అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

---




## ఎమ్మెల్యేను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసి అవహేళన పరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని తాడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు బండారి సంపత్ శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. కమలాయపల్లి గ్రామం నుంచి చిట్యాల తాడూరు గ్రామాల్లో బీటీ రోడ్డు నిర్మాణం కోసం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవ చూపి ప్రతిపాదనలు పంపించడం వల్ల ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు. ఈ విషయంలో తమ పార్టీ తరపున హర్షం వెలిబుచ్చడం గిట్టక కాంగ్రెస్ పార్టీ నాయకులు బందిగా రాకేష్ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి, నాయకులు పుర్మా ఆగం రెడ్డి, కర్క సంతోష్ రెడ్డి, వంగ జయ, తోట్ల రాజేశ్వరి, దాసరి కళావతి, వజ్రోజు శంకరాచారి తదితరులు తమ గ్రామ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫ్లెక్సీ చెట్టుకు కట్టి చెప్పుల దండ వేసి అవమానపరిచారని, అలాంటి వారిపై చర్య తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చేర్యాల బీఆర్ఎస్ నాయకులు పుర్మా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, గదరాజు చందు, నాగేశ్వరరావు, శివ గారి అంజయ్య, ఎలీషా, ఔషర్ల వెంకటేష్, పెడతల ఎల్లారెడ్డి, ఉల్లంపల్లి కరుణాకర్, మంగోలు చంటి, అనంతుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే నాయకులైన వేళ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** విద్యార్థులే రాజకీయ నాయకులయ్యారు. ఒకరు సీఎం, మరొకరు డిప్యూటీ సీఎం, ఇంకొకరు ప్రతిపక్ష నేత.. మరికొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు. వారి మధ్య వాద ప్రతివాదాలు.. ఆలోచింపజేసే చర్చలు.. వీటన్నింటికీ మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో శనివారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ వేదికగా నిలిచింది. పాఠశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, కరస్పాండెంట్ జె.ఊర్మిళ నేతృత్వంలో 9వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గవర్నర్ గా పి. శివప్రసాద్, సీఎంగా కె.అఖిల్, స్పీకర్ గా ఆర్. హర్షిణి, డిప్యూటీ సీఎంగా ఎల్. సుప్రియ, ప్రధాన ప్రతిపక్ష నేతలుగా మెరుగు అభినయ్ రామ్, వేణు, వివేక్, కె.యశ్వంత్ వ్యవహరించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. నిజమైన నాయకుల్లా మాట్లాడుతూ వివిధ అంశాలపై చర్చించారు. వారి మధ్య జరిగిన వాద ప్రతివాదాలు చూపరులను కట్టిపడేశాయి. లెక్కలతో సహా వారు మాట్లాడిన తీరు ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేసింది. నేటి బాలలే రేపటి నాయకులు అన్న చందంగా కార్యక్రమం ఆద్యాంతం విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారికి శిక్షణ ఇచ్చిన సోషల్ టీచర్ బి. వెంకట సోములు, ఇతర టీచర్లు, సిబ్బందిని పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ అభినందించారు.





## కేయూ రిజిస్ట్రార్‌ను కలిసిన పార్ట్ టైం అధ్యాపకులు

**వరంగల్, మన చౌరాస్తా :** కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్ గా పదవి భాధ్యతలు చేపట్టిన ఆచార్య రాంచంద్రంను కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు సోల్తి కిరణ్ గౌడ్, జనరల్ సెక్రటరీ డా .నాగేశ్వర్ రావు, సుమంత్, మోహన్ శ్రీకాంత్ యాదవ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, శ్యాసుందర చారి, రవీందర్, రజినీకాంత్, డాక్టర్ జి. మాణిక్యరావు, డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ వై .ప్రభాకర్, సోమలింగం లక్ష్మణ్, సీనియర్ పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

---



## కురుమ సంఘం అధ్యక్షుడికి సన్మానం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** నూతనంగా ఎన్నికైన బచ్చన్నపేట మండల కురుమ సంఘం యూత్ అధ్యక్షుడు కర్రె నరేశ్ ఆ సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో యూత్ అధ్యక్ష పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు, సహకరించిన జిల్లా మండల కురుమ సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా కురుమలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో మండల కురుమ నాయకులు ఏంటే శ్రీనివాస్, ఓరుగంటి సిద్దులు, పులి రాజు, గుత్తి సంపత్, మల్గ సురేష్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

---




## ఆగపేటలో మండల స్థాయి ‘ప్రజ్ఞోత్సవ్’

**నర్మెట, మన చౌరాస్తా :** నర్మెట మండలం మండలంలోని ఆగపేట ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ ప్రజ్ఞోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ఎం.నగేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, పాటలు, క్విజ్, నాటకాలు, నృత్య పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ఇట్టబోయిన యశస్వినికి తెలుగు స్టోరీ రైటింగ్, రీడింగ్ లో ప్రథమ, ద్వితీయ బహుమతి అందుకుంది. ఎంఈవో మడిపల్లి ఐలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హన్మంతాపూర్ ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వి.ఆశలత, గైడ్ టీచర్స్ విద్యావతి, మినలాపురం పవన్ పాల్గొన్నారు.

Local News



# కుళ్లిన చికెన్.. అపరిశుభ్ర పాలు

## జనగామ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల తనిఖీ

**జనగామ , మన చౌరాస్తా :** జనగామ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు చేసింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల ప్రకారం శనివారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,పి.స్వాతి, శివ శంకర్ రెడ్డి, ప్రభాకర్,వినీల్ ల బృందం జనగామ పట్టణంలోగల డైన్ 9 రెస్టారెంట్ , రఘునాథపల్లి లోని గోవర్ధనగిరి గ్రామం లో శక్తి పాలు, పాల పదార్థాల తయారీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డైన్ నైన్ రెస్టారెంట్ వంట గది పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, అపరిశుభ్ర రిఫ్రిజిరేటర్ లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడం , సుమారు రూ. 21, 916 విలువ కలిగిన నిలువ చేసిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను, హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన తందూరి చికెన్, మండి, కాలం చెల్లిన మష్రూమ్స్, లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన బిర్యానీ తయారీలో వాడే జాపత్రి కాజు, నిషేధిత మయనిస్ గుర్తించారు. హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి,టాస్కోఫోర్స్ టీం అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ,అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్. ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేసారు.

### అపరిశుభ్ర వాతావరణంలో పాలు..

రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామంలో గల శక్తి పాలు,పాల ఉత్పత్తుల తయారీ కేంద్రంలో విస్తృత తనిఖీ చేశారు. పూర్తిగా అపరిశుభ్రత వాతావరణం లో పాలు,పాల ఉత్పత్తుల తయారీ జరగడం, ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం,తుప్పు పట్టిన యంత్రాలను పాల తయారీకి ఉపయోగించడం, స్టోర్ రూమ్ లో చనిపోయిన బల్లి ప్రక్కన అపరిశుభ్రంగా ఉన్నటువంటి ప్రదేశంలో పాల ఉత్పత్తి తయారీలో ఉప



యోగించే ఆహార ముడి సరుకులు పెట్టడం గుర్తించారు. ఈగలు , దోమలతో కూడిన సుమారు రూ. 50వేల విలువగల వంద కిలోల నెయ్యి,బ్యాచ్ నెంబర్,ఎక్స్పైరీ డేట్ లేనటువంటి సుమారు రూ. 26 , 980 విలువగల 720 కిలోల సరైన ఉష్ణోగ్రత లో ఉంచని ఫంగస్, ఈగలతో కూడిన పెరుగు ను అక్కడికక్కడే ధ్వంసం చేసారు. బ్యాచ్ నెంబర్ లేనటువంటి 1700 కిలోల, రూ.1,22,400 విలువ గల పెరుగును సీజ్ చేసి అనుమానిత శాంపిల్ ను సేకరించారు. పాల తయారీ కేంద్రంలో మెయింటైన్ చేయవలసినటువంటి సరైన రికార్డులు లేకపోవడం, ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఎంతటి వారైనా ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని హెచ్చరిస్తూ లేనిచో చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు, సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించారు. ఆహారాన్ని తయారుచేసి, నిలువ,రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అమ్మేటప్పుడు బాధ్యతతో వ్యవహరించాలన్నారు. సురక్షితమైన, పరిశుభ్రమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి సూచించారు.




### 40 ఏళ్ల తర్వాల కలుసుకున్నరు..

**కాజీపేట సెయింట్ గేబ్రియల్స్ స్కూల్ 70వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1985-86 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు 40 ఏళ్ల తర్వాత కలుసుకుని పాఠశాలలో సందడి చేశారు.** - మన చౌరాస్తా, కాజీపేట



# సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**చేర్యాల, మన చౌరాస్తా :** రోడ్లు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. మండలంలోని తాడూరు కమలాయపల్లి చిట్యాల గ్రామస్తుల ఆధ్వర్యంలో చేపట్టిన పాలాభిషేక కార్యక్రమం అనంతరం కాంగ్రెస్ చేస్తున్న పనులు తానే చేస్తున్నానని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఆయన చిత్రపటానికి చెప్పుల దండ వేసి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మురవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మా ఆగంరెడ్డి, మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ ప్రాంత ముద్దుబిడ్డగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరు ప్రతాపరెడ్డి ఈ పదవులు లేకున్నా నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లప్పుడూ పనిచేస్తున్నారని గుర్తు చేశారు. తాడూరు చిట్యాల కమలాయపల్లి గ్రామాలకు పిఆర్, ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి 612.07 కోట్లు, కడవేరుగు వంతెన నిర్మాణానికి 2.80 కోట్లు చెక్ డ్యాములు బీటి రోడ్ల నిర్మాణాలు సిసి రోడ్లు సాగునీరు అనేక అభివృద్ధి పనుల కోసం కావలసిన నిధుల విషయాన్ని ముఖ్యమంత్రి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన గొప్ప వ్యక్తి కొమ్మూరి అని కొనియాడారు. ఇలాంటి పనులను తాను చేసినట్లుగా చెప్పుకునే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందిగ రాకేష్ కృష్ణ, వంగ జయా రెడ్డి, దాసరి కళావతి, తోళ్ళ రాజేశ్వరి,ముస్త్యాల యాదగిరి, కర్క సంతోష్ రెడ్డి, బైరగోని భాను, బైతి శ్రీనివాస్, సింగపాక కుమార్, శవల్ల రాజయ్య, వజ్రోజు శంకరాచారి, అంబాల బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.




# చిన్నారిని దీవించిన కొమ్మూరి

**చేర్యాల, మన్ను చౌరాస్తా :** చేర్యాల పట్టణ యువజన నాయకుడు నీలం సన్నీ కుమారుడు విహాన్ అబ్రహం మొదటి జన్మదినోత్సవం సందర్భంగా శనివారం జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరై దీవించారు. ఆయన వెంట పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మా ఆగంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్ నాయకులు బందీగా రాకేష్ కృష్ణ, చెట్కూరి కమలాకర్, అందె నాని బాబు, సంజీవులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# కొడవటూరు దేవస్థానం పాలకమండలి నియామకం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** శ్రీ కొడ్వటూర్ సిద్దేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకమండలి నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ పాలకమండలి పదవీ కాలం ఒక సంవత్సరంతో ముగుస్తుందని ఉత్తర్వులలో పేర్కొంది. పాలకమండలిలో సభ్యులుగా మంతపురి రాములు, ఇమ్మడి తిరుపతిరెడ్డి, కాశిరెడ్డి శ్రీనివాస్, నిమ్మ కర్ణాకర్ రెడ్డి, పెనుమెల్లి వెంకటయ్య, ఏర్ల శివరాములు, రావుల భిక్షపతి, సూత్రమే రామకృష్ణ, వల్లాల సత్యనారాయణ, కీసరి రమేష్, మొద్దు బాల బాస్కర్ , అముదాల మల్లారెడ్డి, నేరేళ్ల రాజేశ్ లను నియమించింది.



అందం ఆమె

# ఇంటి పేరు..

నేహా శెట్టి.. ఈ పేరు కంటే రాధిక అంటే టక్కున గుర్తుపట్టేస్తారు. మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టి 2016లో కన్నడ చిత్రం ముంగారు మలే 2తో తెరంగేట్రం చేసింది ఈ బ్యూటీ. ప్రస్తుతం తెలుగు చిత్రాల్లో ఎక్కువగా కనిపిస్తుంది ఈ ముద్దుగుమ్మ. 5 డిసెంబర్ 1999న కర్ణాటకలోని మంగళూరులో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ నేహా శెట్టి. పెరిగింది మాత్రం బెంగుళూరులోనే. ఆమె తల్లి దంతవైద్యురాలు, ఆమె తండ్రి వ్యాపారవేత్త మరియు ఆమెకు ఒక చెల్లెలు కూడా ఉంది. ఆకాష్ పూరి హీరోగా కనిపించిన 'మెహబూబా' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన నేహా శెట్టి.. ఆ తర్వాత సందీప్ కిషన్ సరసన 'గల్లీ బాయ్'తో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. కానీ ఈ రెండు చిత్రాలు కూడా బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడ్డాయి. అయితేనేం సరిగ్గా ఐదేళ్ల తర్వాత డీజే టిల్లుతో సూపర్ హిట్ కొట్టింది. రాధిక పాత్రలో నేహా శెట్టి ప్రేక్షకులకు తెగ నచ్చేసింది. ఈ పాత్ర ఆమెకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను తెచ్చిపెట్టింది. డీజే టిల్లు బ్లాక్‌బస్టర్‌తో నేహా శెట్టికి వరుసగా అవకాశాలు వచ్చాయి. 2023లో కామెడీ డ్రామా చిత్రం 'బెదురులంక 2012'లో కార్తికేయకి జోడిగా నటించి మరో హిట్ దక్కించుకుంది ఈ ముద్దుగుమ్మ. అదే ఏడాది కిరణ్ అబ్బవరంకి జోడిగా 'రూల్స్ రంజన్' సినిమాలో కథానాయకిగా నటించింది. ఈ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోలేదు. 2024లో వచ్చిన సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన టిల్లు స్క్వేర్‌లో మరోసారి రాధికగా అదితి పాత్రలో ఆకట్టుకుంది. తర్వాత విశ్వక్‌సేన్ సరసన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో హీరోయిన్‌గా నటించింది. ఈ మూవీ ఆకట్టుకోలేకపోయింది. సోషల్ మీడియాలో యమ యాక్టివ్‌గా ఉండే ఈ అమ్మడు పోస్టులకు కుర్రకారు తెగ కామెంట్లు చేస్తున్నారు.